సిమ్లా సిటీకి దూరంగా మంచుకొండల మధ్య ఉన్న 'కుఫ్రీ రిసార్ట్'లోని బార్‌లో పార్టీ చేసుకుంటున్నారు ముగ్గురు మిత్రులు.
సుఖ్‌వీందర్, అజిత్, పీటర్‌లు వీక్ ఎండ్‌లో సరికొత్త అనుభవాలు, అనుభూతులు అనుభవించడానికి అక్కడకు చేరుకున్నారు.
అప్పటికే రెండు రౌండ్లు పూర్తయ్యాయి. అంతవరకు గజగజ వణికిస్తున్న చలి వాళ్ళను చూసి పారిపోయింది.

# విష సంస్కృతి

ఆదిత్య

చలి స్థానంలో వాళ్ల నరనరాల్లో ఉత్సాహం ఉరకలేస్తోంది. వళ్ళు వేడెక్కింది.

''అయితే మనం ఇవాళ పొరిగింటి కూర రుచి చూడబోతున్నామన్నమాట.....'' అన్నాడు సుఖ్‌వీందర్. మూడు గ్లాసుల్లో మూడో పెగ్గు ఒంపుతూ.

''పొరిగింటి పుల్లకూర అంటారుగా....'' అమాయకంగా అన్నాడు అజిత్.

''అది పుల్లగా ఉంటుందో, తియ్యగా ఉంటుందో తింటేనే కదా రుచి తెలిసేది.....'' బిగ్గరగా నవ్వుతూ అన్నాడు పీటర్, సుఖ్‌వీందర్‌లు.

మూడో రౌండ్ పూర్తికాగానే.

''కూర రుచి చూద్దాం పదండి....''

లేచి నిల్చుని తూలుతూ అన్నాడు అజిత్.

''ఇప్పుడు వెళ్ళావంటే వాళ్ళే నిన్ను తినేస్తారు. కాసేపు ఇక్కడే కదలకుండా కూర్చో....'' అంటూ మరో పెగ్గు గ్లాసులో ఒంపారు.

పీటర్ గడియారం వైపు చూసుకొంటూ ''ఇంకో అరగంట టైమ్ ఉంది...''

''కానీ బ్రదర్... శృంగారంలో నిదానమే ప్రధానం... అందనిది అందుకోవడంలోనే ఆనందం రెట్టింపవుతుంది...కొంచెం నిదానించు...'' చెప్పాడు సుఖ్‌వీందర్.

''అన్నట్టు జాగ్రత్త సుమా ఏ మాత్రం తేడాలొచ్చినా మనగతి అధోగతే...'' పీటర్ హెచ్చరించాడు.

''నువ్వు పాలగ్లాసులు పంపించావుగా..?'' అడిగాడు సుఖ్‌వీందర్.

''రూమ్ బాయ్‌కి వంద రూపాయలు టిప్ కూడా ఇచ్చాను...'' చెప్పాడు పీటర్.

''గుడ్... ఇక లేద్దామా... మరీ లేటయిందంటే అడవిగాచిన చందాన అవుతుంది... పద'' అంటూ హుషారుగా లేచాడు సుఖ్‌వీందర్.

అతన్ని ఫాలో అయ్యారు అజిత్, పీటర్‌లు.

★ ★ ★

రూమ్‌లో అడుగుపెట్టిన సుఖ్‌వీందర్‌కు డబుల్ కాట్ బెడ్‌పై పూలచెండులా పడుకున్న పడతిని చూస్తూనే నరాలు జివ్వుమన్నాయి.

ఆమె ఊపిరి తీసినప్పుడల్లా ఎగిసి పడుతున్న పరువాల పొంగుల్ని చూస్తుంటే అతనికి ఊపిరి ఆగినట్లుగా ఉంది.

సిమ్లా ఆపిల్ పండ్లను గుర్తుకు తెచ్చే ఎర్రెర్రని బుగ్గలు చూస్తూ గుడ్లు మిటకరించాడు.

ఆమె నిద్రలో ఉన్నా కోరికల సెగ ఎగదోసేలా ఉన్న ఎర్రటి తమలపాకు పెదాల్ని చూస్తూనే ముందుకు ఒరిగి పెదాల్ని కసుక్కున కొరికాడు.

విరహవేదనలో వేగిపోయిన ఆ పడతి పెదాలు చురుక్కుమనడంతో మత్తుగా గాలికి అల్లాడుతున్న తీగ పందిరికి అల్లుకున్నట్టు సుఖ్‌వీందర్‌ను అల్లుకుంది.

ఎప్పటి నుండో ఆ అందాల్ని సొంతం చేసుకోవాలని ఆశగా ఎదురుచూస్తున్న సుఖ్‌వీందర్ ఆమెను ఆవేశంగా హత్తుకున్నాడు. ఆమె తియ్యగా మూలిగింది.

పేరుకు తగ్గట్టుగానే సుఖాల్లో ఓలలాడాడు సుఖ్‌వీందర్.

★ ★ ★

మరునాడు ఉదయం ముచ్చటగా మూడు

జంటలు మంచుకొండల్లో విహరిస్తున్నారు.

మగవాళ్లు సుఖ్‌వీందర్, అజిత్, పీటర్‌లు మంచు ముద్దల్ని బంతుల్లా చేసి వరుసగా తమ భార్యలైన సిమ్రాన్, రవీన్, మరియాలపై వేస్తున్నారు.

వాళ్ళు కూడా తామేమీ తక్కువకాదన్నట్లుగా మంచుని దోసిళ్ళతో ఎత్తి మగాళ్ల మీద పోయసాగారు.

మంచుకొండల్లోని విహారాన్ని తమ జ్ఞాపకాల పొదిలో పదిలంగా దాచుకున్నారు.

సిమ్రాన్, రవీనాలు ''ఈ స్థల మహత్యమో ఏమో కాని నిన్న రాత్రి అనుభవం కొత్తగానూ, థ్రిల్లింగ్ గానూ ఉంది....'' అంటూ గలగలా నవ్వుతూ మరియాకు తెలియజేసారు.

మరియా వాళ్ళమాటలకు ఎలాంటి స్పందన వ్యక్తం చేయకుండా మౌనంగా ఉండిపోయింది.

''ఏయ్ మాట్లాడవేమిటే...? రాత్రంతా పీటర్ నిద్ర పోనీయలేదా ఏవిటి?'' అంటూ ఆట పట్టించ సాగారు సిమ్రాన్, రవీనాలు.

ఒక్కసారి కళ్ళు మూసుకొని రాత్రి జరిగింది గుర్తు చేసుకోసాగింది మరియా.

ఆమెకు ఎందుకో గుండె ఝల్లుమంది.

అంత చలిలోనూ ఆపాదమస్తకం చమటలు పట్టసాగాయి.

''నాకు ఒంట్లో బాగాలేదు నేను వెంటనే హోటల్ రూమ్‌కు వెళ్ళిపోతాను...'' వాళ్ల సమాధానాన్ని కూడా వినకుండా టాక్సీ ఎక్కి హోటల్ రూమ్‌కు వెళ్లిపోయింది మరియా.

ఆమె వెళ్లిన వైపే ఆశ్చర్యంగా చూస్తూ ఉండిపోయారు మగవాళ్ళు ముగ్గురూ.



★ ★ ★

యథావిధిగా బార్‌లో మళ్ళీ మగాళ్లు ముగ్గురూ జల్సా చేసుకోసాగారు.

''పొరిగింటి కూర ఎలాగుంది?'' అడిగాడు పీటర్, సుఖ్‌వీందర్‌ను గ్లాసు అతని ముందుకు తోస్తూ.

గ్లాసు అందుకొని ఒక్క గుక్కలో గ్లాసు ఖాళీ చేసి ''మహా కమ్మగా ఉంది... ఈ రోజు కూడా నన్ను రుచి చూడనీ'' అన్నాడు మరో పెగ్గు పుచ్చుకుంటూ.

''నో... నో... మన షరతు ప్రకారం కేవలం ఒక్క రోజుకు మాత్రమే...'' గట్టిగా అన్నాడు పీటర్.

''ఈ ఒక్క రోజు కూడా గడవనీ...రేపటి నుండి ఢిల్లీలో మన రొటీన్ లైఫ్ మనకు ఉండనే ఉంది...'' బ్రతిమాలుతున్న ధోరణితో అడుగుతున్నాడు సుఖ్‌వీందర్.

''రుచి బాగా మరిగావే...'' నవ్వుతూ అన్నాడు అజిత్.

''లేదు...వీల్లేదు... నేనొప్పుకోను...'' ఖండితంగా చెప్పాడు పీటర్.

''నువ్వేం చేస్తావో నేనూ చూస్తాను...'' అంటూ తూలుతూ అక్కడి నుండి కదిలాడు.

''ఉండు నీ అంతుచూస్తాను...'' అంటూ పీటర్ కూడా లేచాడు.

★ ★ ★

కుఫ్రీ రిసార్ట్ బయట కాపలా తిరుగుతున్నాడు సెక్యూరిటీ ఆఫీసర్ రాంసింగ్.

ఇంతలో 'ఢాం' అన్న తుపాకీ మోతతో బాటు కెవ్వుమన్న కేక కూడా వినిపించింది.

రాంసింగ్ శబ్దం వచ్చిన వైపుకి పరుగెత్తాడు. బాల్కనీలో ఓ శాల్తీ పడి ఉండడం గమనించాడు రాంసింగ్.

దగ్గర కెళ్లి చూసాడు అలా పడి ఉన్న వ్యక్తి సుఖ్‌వీందర్.

అప్పటికే రిసార్ట్ లోని జనం అక్కడ గుమికూడారు.

రవీనా, సిమ్రాన్, మారియాలతో బాటు అజిత్

కూడా అక్కడకు చేరుకున్నాడు. కాని ఆ బృందంలో పీటర్ కనిపించలేదు.

అజిత్‌కు ఈ దారుణం పీటర్ చేసుంటాడనిపించింది. అందుకే ఎటో పారిపోయి ఉంటాడనుకున్నాడు.

ఇంతలో పోలీసులు రంగ ప్రవేశం చేసారు. ఎస్.ఐ. మనోజ్ మిశ్రా, సుఖ్‌వీందర్ గురించి ఆరా తీసాడు.

సుఖ్‌వీందర్‌ని ఆఖరిసారిగా చూసిన అజిత్‌ని ముందుగా విచారించాడు. ఎస్. ఐ. మనోజ్.

''సుమారు పదకొండు గంటల వరకూ అందరం కలిసే ఉన్నాం. పార్టీలో సుఖ్‌వీందర్, పీటర్‌ల మధ్య మాటా మాటా పెరిగింది...'' పీటర్ మాటలకు అడ్డుపడుతూ ''ఏ విషయంలో గొడవ జరిగింది...?'' ప్రశ్నించాడు ఎస్. ఐ.

''అది... అది...'' అంటూ నీళ్ళు నమలసాగాడు అజిత్.

''మీరు ఏదో దాచాలని ప్రయత్నిస్తున్నారు. అలా దాచారంటే ఈ హత్యానేరం మీమీద పడు తుంది...'' అని బెదిరించేసరికి.

''చెబుతాను కాని ఇక్కడకాదు...'' అంటూ తలొంచుకున్నాడు అజిత్.

''సరే ఇటు రండి...'' అంటూ పక్క గదిలోకి తీసుకెళ్లాడు ఎస్.ఐ.

అయిదు నిమిషాల తరువాత సుఖ్‌వీందర్ శవాన్ని పోస్ట్‌మార్టంకు పంపించి. పీటర్‌కై అన్వేషణ ప్రారంభించారు.

'ఏదో సరదాగా కాలక్షేపానికని వస్తే ఈ అపశృతి ఏమిటి భగవాన్!' అనుకున్నారు ఆడవాళ్ళు ముగ్గురూ.

★ ★ ★

ఇంతలో ఎస్.ఐ.మనోజ్ మిశ్రాకు ఓ సమాచారం అందింది. అది వింటూనే హుటాహుటిన రిసార్ట్ నుండి బయలు దేరాడు.

దారిలో మంచులో కూరుకుపోయిన ఓ పురుషుడి శవం కనిపించింది. అక్కడ గుమిగూడిన జనం పోలీ సుల్ని చూస్తూనే దారితొలిగారు.

దాన్ని వెలికి తీసారు. జేబులో ఐడెంటిటి కార్డ్ చూసారు దాని మీద 'పీటర్, ఢిల్లీ' అని రాసి వుంది.

కుఫ్రీ రిసార్ట్‌లో అజిత్ చెప్పిన పీటర్ ఇతనే అని పించింది. పీటర్ కూడా తుపాకి దెబ్బకే మరణించాడు. కుడి భుజంపై బులెట్ గాయం ఉంది.

సుఖ్‌వీందర్ బాడీలో దొరికిన బుల్లెట్, పీటర్ బాడీలో బుల్లెట్‌తో మ్యాచ్ అయింది.

అంటే ఇద్దరినీ హత్య చేసింది ఒక్కరే.

పీటర్ హత్య గురించి మరియాకు తెలియజేద్దా మని మళ్ళీ రిసార్ట్ చేరుకున్నాడు మనోజ్ మిశ్రా.

★ ★ ★

రిసార్ట్ ఆవరణలోకి జీపు అడుగు పెడుతుండ గానే ఘొల్లుమన్న రోదనలు వినిపించసాగాయి. ఎస్.ఐ. మనోజ్ మిశ్రా ఒక్క అంగలో ఏడుపు విని పించిన వైపు చేరుకున్నాడు.

అజిత్ నిర్జీవంగా పడి ఉన్నాడు. నోటినుండి నురగలు వస్తున్నాయి. అతనికి విషప్రయోగం జరి గింది. కొద్దిపాటి వ్యవధిలో ముగ్గురూ దుర్మరణం పాలుకావడం ఆశ్చర్యానికి గురి చేసింది అక్కడున్న అందరికీ.

ఎస్.ఐ మనోజ్ మిశ్రా రవీనా, సిమ్రాన్, మరియాలను పిలిపించి–

''జరిగిందానికి నేను విచారిస్తు న్నాను. మీరు కంప్లయింట్ ఇస్తే ఈ దారుణానికి కారకులయిన వారిని అరెస్ట్ చేస్తాను...'' అన్నాడు సానుభూతిగా.

''మేమెలాంటి కంప్లయింట్ ఇవ్వద లచుకోలేదు...'' ముక్త కంఠంతో ముగ్గురూ ఒక్కసారిగా అన్నారు.

సూది క్రింద పడ్డా వినపడేటంత నిశ్శబ్దం ఆవరించిందక్కడ.

వాళ్ళేం మాట్లాడుతున్నారో ఎస్.ఐ మనోజ్ మిశ్రాకు అర్థం కాలేదు.

''చనిపోయిన ముగ్గురూ మీ భర్తలే...''

''అది నిన్నటివరకూ... పీటర్ నా భర్త వాడి నికృష్టపు ఆలోచనతో భర్త అనే పదానికి అర్థం తుడి చేసాడు. భర్త హోదాను, గౌరవాన్ని సమాధి చేసాడు...'' ఆవేశంగా అంది మరియా.

''భార్యా భర్తల పవిత్ర బంధాన్ని అపవిత్రం చేసాడు సుఖ్‌వీందర్. ఇప్పుడు నా దృష్టిలో వాడు కేవలం కాముకుడు... అందుకే... అందుకే నా ఈ చేతుల్తో...'' మాటలు రాక రెండు చేతుల్తో మొహాన్ని కప్పుకుని కుళ్ళి కుళ్ళి ఏడవసాగింది సిమ్రాన్.

''మాకూ ఓ మనసుంటుందని, మాకు ఇష్టాలు, అయిష్టాలు ఉంటాయని గ్రహించలేని మూఢుడయ్యాడు అజిత్. కేవలం తుచ్ఛమయిన కోరికతో మా ప్రమేయం లేకుండానే మమ్మల్ని మలినం చేసారు...'' రవీనా మాట పూర్తికాకుండానే.

''భార్యల్ని మార్చుకోవాలనే విషసంస్కృతికి తలొగ్గి మాకు తెలియకుండా పాలల్లో మత్తుమందు కలిపి మా జీవితాలతో ఆడుకున్నారు. అమాయకంగా భర్త కోసం ఎదురుచూస్తున్న నన్ను సుఖ్‌వీందర్ కాటేసాడు. అంత మత్తులో ఉన్నాకూడా లీలగా నాతో ఉన్నది నా భర్తకాదని నా అంతరాత్మ ఘోషించింది. గడ్డంతో ఉన్నది సుఖ్‌వీందర్ అనిపించింది... అదే విషయం రవీనా, సిమ్రాన్‌లకు తెలిపా... వాళ్ళు కూడా నాలాంటి సందిగ్ధంతో ఉన్నారు. నా మాటలు విన గానే జరిగిన దారుణం తెలిసి ఉడికిపోయారు. అలాంటి భర్తలు ఉన్నా ఒకటే పోయినా ఒకటే అన్నారు. వాళ్ళను ఏం చేసినా పాపం లేదని పించింది. అందుకే...'' ఇక మాట్లాడ లేక కూలబడి పోయింది మరియా.

వాళ్ల మాటలు విన్న మనోజ్ మిశ్రా గుండె బరు వెక్కింది. ఉద్యోగ ధర్మంగా ముగుర్నీ అరెస్ట్ చేసి పోలీస్ వ్యాన్ ఎక్కించాడు.

కేసు విచారణలో ఉంది.

★



## మళ్ళీ రజనీ సరసన మీనా

ఈ మధ్య పాపం మీనాకి ఒక్క సినిమా కూడ తగల్లేదు. పనిపాటూ లేక ఇంట్లోనే కూర్చుంటోంది. ఖాళీగా ఉంది కదా అని సెంథిల్ హీరోగా నటిస్తోన్న ఓ సినిమాలో అతని సరసన హీరోయిన్‌గా అవకాశం ఇచ్చారు. పొంగిపోయింది మీనా. పోనీలే ఏదో ఒకటి అనుకుంది. ఏ ముహూర్తాన ఆ సినిమాలో బుక్కయిందో కాని అదృష్టం కలసొచ్చి రజనీకాంత్ సరసన నటించేందుకు తమిళ సినిమా 'కుశేలన్'లో బుక్కయింది. దాంతో ఇప్పుడు సెంథిల్ సరసన నటించడానికి మీనాకి ఇష్టం లేదు. మలేషియా అడవుల్లో షూటింగంటూ బయల్దేరండంటే పట్టించుకోవట్లేదు. రజనీ పక్కన అవకాశానికి, సెంథిల్ పక్కన అవకాశానికీ తేడా లేదూ!? పైగా అడవుల్లో షూటింగంటే వస్తుందా? రాదుగాక రాదు!!